ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

- బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి
- డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి
- కాంగ్రెస్ నుంచి 100 మంది బీఆర్ఎస్‌లో చేరిక

యాదగిరిగుట్ట, అక్టోబర్1: ఎన్నికలు సమీపించగానే ఆచరణ సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారని, వారి అసత్య ప్రచారాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు తిప్పి కొట్టాలని డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం కార్యకర్తలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తేరాల నర్సింహులు, సిద్దులు, శ్రీను, కొడెపాక నాగరాజు, తేరాల సంతోశ్, ఉప్పునూయల రాజుతోపాటు 100 మంది ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గొంగిడి మహేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే గ్రామాల్లో అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తున్నదన్నారు. అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని స్పష్టం చేశారు. ఎన్నికల వేళ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. బంగారు తెలంగాణ ఏర్పాటు చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలువాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అద్భుత అభివృద్ధి జరిగిందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలో కుల సంఘాల భవనాలు నిర్మించామని, పట్టణాలను సుందరీకరించామని తెలిపారు. కార్యకర్తలంతా కలిసి ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతను మరోసారి గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్‌యాదవ్, యువజన విభాగం ఉపాధ్యక్షుడు శంకర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, విప్ సునీతామహేందర్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామాజీపేట రోడ్డుకు నిధుల మంజూరుపై హర్షం

- సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

యాదగిరిగుట్ట, అక్టోబర్1: మండలంలోని పెద్దకందుకూరు వయా రామాజీపేట నుంచి యాదగిరిగుట్టకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.65 లక్షలు మంజూరుపై ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పెద్దకందుకూరులో సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాజీపేట సర్పంచ్ మొగిలిపాక తిరుమలారమేశ్, పెద్దకందుకూరు ఉప సర్పంచ్ మచ్చ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలకు మహర్దశ చేకూరిందన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పెద్ద కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు సీసా రమేశ్, రామాజీపేట అధ్యక్షుడు మొగిలిపాక రామచందర్, నాయకులు మచ్చ ముత్యాలు, ఆరె స్వామిగౌడ్, వేముల సత్యనారాయణ, తొలుపునూరి సురేందర్, గుండ్లపల్లి నర్సింహులు, ముక్క ఆనందం, సీసా నర్సింహులు, గుండ్లపల్లి సత్యనారాయణ, యువజన నాయకులు లింగస్వామి, గుండ్లపల్లి రంజిత్, దర్శనం రాజు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తిరుమలగిరి : ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిని

- మున్సిపల్ చైర్ పర్సన్ రజిని

తిరుమలగిరి, అక్టోబర్ 1 : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రజిని అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మున్సిపల్ సిబ్బందితో కలిసి చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు కందుకూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

మోత్కూరులో

మోత్కూరు : పట్టణంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రీ మేఘారెడ్డి కార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి హేమంత్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

మోత్కూరు, అక్టోబర్ 1: మండలంలోని పనకబండకు చెందిన బత్తిని నవ్యరాణి ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందింది. ప్రభుత్వ సాయం కోసం దరఖాస్తు చేసుకోగా తుంగతుర్తి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సహకారంతో సీఎం సహాయనిధి నుంచి రూ.45 వేలు మంజూరయ్యాయి. ఆదివారం సర్పంచు బత్తిని తిరుమలేశ్ బాధితురాలి ఇంటికి వెళ్లి చెక్కును అందించారు.

చెక్కు అందిస్తున్న సర్పంచ్ తిరుమలేశ్

గుమిడెల్లి శతకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నరసింహారెడ్డి, కవులు, ప్రజాప్రతినిధులు

సమాజాన్ని మేల్కొలిపేలా సాహిత్యం ఉండాలి

- తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ కార్యదర్శి నరసింహారెడ్డి

మోత్కూరు, అక్టోబర్1: సాహిత్యం సమాజాన్ని మేల్కొలిపేలా ఉండాలని ప్రముఖ సాహితీవేత్త, తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ కార్యదర్శి ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. కవి, తెలుగు భాషా పండితుడు గుమిడెల్లి వెంకన్న రచించిన గుమిడెల్లి శతకాన్ని ఆదివారం పట్టణంలోని వైజే గార్డెన్స్‌లో ప్రజా భారతి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాహిత్యంలో లోతైన భావం ఉంటేనే ప్రజల్లో నిలిపోతుందన్నారు. సాహిత్యం ప్రస్తుతం ఆధునిక రూపాన్ని సంతరించుకుందని, వచనం, కథనం, నాటకం, పద్యం, గేయం ఏదైనా కాలానికి అనుగుణంగా మార్చి రచించడం ద్వారా రచయితలు ప్రజల మదిలో గుర్తిండిపోతారన్నారు. ప్రముఖ అవధాని అవుసల భానుప్రకాశ్, ప్రముఖ సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ మాట్లాడారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రజా భారతి అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, ప్రధాన కార్యదర్శి బండారు జయశ్రీ, సర్పంచ్ సరిత, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, ప్రతినిధులు ఎస్ ఎన్‌చారి, గాదే వెంకటేశ్వర్లు, జయశ్రీ, సోమయ్య, మనోహరాచారి, ఉప్పలయ్య పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న రజాక్

గాదరి కిశోర్‌కుమార్ గెలుపునకు కృషి చేయాలి

- రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రజాక్

మద్దిరాల, అక్టోబర్ 1 : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యేగా మరోసారి గాదరి కిశోర్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించేందుకు యువత కృషి చేయాలని రైతుబంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువజన సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తలందరూ ఐక్యంగా ఉండి పార్టీ పటిష్టత కోసం పాటుపడాలన్నారు. పార్టీకోసం పని చేసే వారికి సముచిత స్థానం లభిస్తుందన్నారు. సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షుడు వడ్డాణం మధుసూదన్, ఉపసర్పంచ్ మల్యాల నర్సయ్య, సీనియర్ నాయకుడు గూడ వెంకట్‌రెడ్డి, బీఎస్ ముదిరాజ్, బీవీరావు, చామకూరి నాగరాజు, మట్టిపల్లి లింగయ్య, మల్యాల రామ్మూర్తి, యూత్ అధ్యక్షుడు రాంపాక నాగరాజు పాల్గొన్నారు.

వృద్ధులకు అండగా నిలువాలి : తాసీల్దార్

తుంగతుర్తి, అక్టోబర్ 1 : వృద్ధులకు ప్రతిఒక్కరూ అండగా నిలువాలని తాసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తాసీల్దార్ కార్యాలయంలో వృద్ధులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎన్నికల సూపరిండెంట్ అల్లావుద్దీన్, ఓరుగంటి సత్యనారాయణ, పాలవరపు సంతోష్, సామ సత్యనారాయణ, సోమయ్య మహేశ్ పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్ విష్ణుకు సన్మానం

అడ్డగూడూరు : మండల గ్రంథాలయ చైర్మన్‌గా ఎంపికైన మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన పాశం విష్ణును ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్, పార్టీ మండల ప్రధానకార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, పట్టణాధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, నాయకులు పూలపల్లి జనార్దన్‌రెడ్డి, బాలెంల విద్యాసాగర్, కమ్మంపాటి పరమేశ్, కడారి సైదులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ సభ్యులకు..

మోత్కూరు : రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులుగా నియామకమైన దబ్బెటి శైలజ, జంగ శ్రీను యాదవ్‌ను ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్, ఎస్సీ, ఎస్సీ అట్రాసిటీ జిల్లా కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేశ్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కూరెళ్ల పరమేశ్, అవిశెట్టి స్వామి, మెంట నాగేశ్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడికి

తిరుమలగిరి : జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన కందుకూరి లక్ష్మయ్యను ఆదివారం 7వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు యాదవరెడ్డి, బొల్లికొండ రాజ మల్లు, నాగరాజు, సురేశ్, నరేశ్, సత్యం, మహేశ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : గ్రంథాలయ చైర్మన్ విష్ణును సన్మానిస్తున్న నాయకులు

పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడిగా ప్రవీణ్

నాగారం, అక్టోబర్ 1 : పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని పస్నూరు గ్రామానికి చెందిన వనం ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఆదివారం మండలంలోని రహదారి బంగ్లాలో నిర్వహించిన సంఘం ఎన్నికలో ఆయనతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అవిరేని రాంబాబు, గౌరవాధ్యక్షుడిగా వనం యాదగిరి, సంయుక్త కార్యదర్శిగా పస్నూరి పురుశోత్తం, కోశాధికారిగా తుమ్మ ఆంజనేయులు, యూత్ అధ్యక్షుడిగా వనం వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షుడిగా కర్నాటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీను, కోశాధికారిగా సురేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్‌రావు, యుగంధర్, వెంకన్న పాల్గొన్నారు.

ప్రవీణ్‌కు నియమకపత్రం అందజేస్తున్న సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనవాస్‌రావు

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

మోత్కూరు, అక్టోబర్ 1: మోత్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2004-05 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పట్టణంలోని ఎస్ఆర్‌గార్డెన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.